

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 07.02.2026 | సంపుటి : 3 | సంచిక :7 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Saturday | 07.02.2026 | volume : 3 | Issue : 7 | Pages : 8 | Cost : 2/- |

విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




07

# యువ భారత్ సూపర్ 'సిక్సర్'

## అండర్-19 వన్డే ప్రపంచ కప్ మనదే..

అండర్-19 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో టీమ్ఇండియా అదరగొట్టింది. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లిన యువ భారత్.. తుది పోరులోనూ అదే దూకుడును ప్రదర్శించింది. ఇంగ్లాండ్‌పై 100 పరుగుల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది.

కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా

# పట్టించుకోని కేంద్రం

కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం

### కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి

నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం

బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు

మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం


నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.

నిజామాబాద్, ఫిబ్రవరి 6 : నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమనిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయ-ంబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల

-మిగతా 2 లో..



06

ఇస్లామబాద్‌లో ఆత్మాహుతి దాడి
సుమారు 25మంది దుర్మరణం



06

గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్..
ముగ్గురు మావోయిస్టులు మృతి



07

ఆర్‌బీఐ వడ్డీరేట్లలో
మార్పుల్లేవ్..
ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



# పన్నుల్లో ప్రజలకు వెసులుబాటు కల్పిస్తాం

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం

మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

02

# హైదరాబాద్ అభివృద్ధికి 20వేల కోట్లు

హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం

ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.



హైదరాబాద్, ఫిబ్రవరి 6 : జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ

-మిగతా 2 లో..

# చర్చ జరగాల్సింది వసతుల మీద..

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

చర్చ జరగాల్సింది వార్డుల్లో మౌలిక వసతుల మీద..

కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి6 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం



-మిగతా 2 లో..



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 135 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 162 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 235 (కిలో) |
| స్కిన్ లెస్ | 267 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹72

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

## ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని



-మిగతా 2 లో..

సిగాచీ మృతుల కుటుంబాలకు

# రూపాయి కూడా ఇవ్వలేదు

ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తా

సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్

సంగారెడ్డి, ఫిబ్రవరి 6 : సిగాచీ బాదిత కుటుంబాలకు కోటి ఇచ్చినట్లు రుజువు చూపితే తాను రాజకీయాల నుంచి వైదొలుగతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత

-మిగతా 2 లో..



ఫిరాయింపుల వ్యవహారంపై

# స్పీకర్ విచారణ

మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : తెలం గాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరా యింపు ఎమ్మెల్యేల కేసు విచార ణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజా గా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకు న్నాయి. జస్టిస్ సంజయ్



-మిగతా 2 లో..

# కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారు

మొదటి పేజీ తరువాయి

అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర



మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి. రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి



సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉ ంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు.

÷-రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఎఐ÷ మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ÷÷-లఓల్గ÷వర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్టర్న్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ÷÷-లఓల్గ÷వర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.హైదరాబాద్ తెలంగాణకు ఉ పాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు. పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉ ంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశరలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది. మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు రూపాయి కూడా ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి

కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు



అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ లేని లోటు ఇప్పుడు అందరికీ తెలుస్తోందన్నారు. పనులు ఎవరు చేస్తారో గమనించి ఓటు వేయాలని హరీశ్ సూచించారు. బీజేపీని కార్మికులు, పేదల వ్యతిరేక పార్టీ అని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ సీఎం అన్న విషయాన్ని మర్చిపోయి ఏదేదో మాట్లాడుతున్నారని.. సీఎం మాట్లాడే భాష తగినది కాదన్నారు. కేసీఆర్‌ను బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను జైలుకు పంపాలని చెబుతున్నారని విమర్శించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ సీఎంగా, తాను మంత్రిగా వస్తానన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచితే తీసుకోవాలని.. ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ప్రజలను మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు. శు క్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పర్యటించిన హరీశ్ రావు.. అక్కడి మహిళలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. మహిళలతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

**తిరుమల, ఫిబ్రవరి 6 :** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .



# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు.

పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

మొదటి పేజీ తరువాయి

చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన



బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణ-సమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

మొదటి పేజీ తరువాయి

కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు



చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

- న భూతో న భవిష్యత్తు అన్నట్లు నిర్వహిస్తాం
- గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది
- ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
- సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి





**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరా బాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. సినిమాల ద్వారా సామాజిక సందేశం ఇవ్వడంతో పాటు ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉంటుందని తెలిపారు. సినిమా ఇండస్ట్రీ ఆస్కార్ వంటి ప్రపంచ స్థాయి అవార్డులను సాధించడం గర్వించదగిన అంశం అటువంటి అంశాలను పునాదిగా చేసుకుని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చాలని ఆలోచనల తో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సినిమా పరిశ్రమకు అవసరమైన ఆర్థిక, సామాజిక, శాంతిభద్రతల పరంగా ఇంకా ఎటువంటి అవసరం అయినా అర్ధరాత్రి తమ ప్రజా ప్రభుత్వం తలుపు తట్టవచ్చని హిూకొంత సీఎం రేవంత్ రెడ్డి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు తాను అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మా అందరిని ప్రోత్సహించాలనేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మా అందరికి తెలియజేయ వలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా, పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలని చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## వికసిత భారత్ లక్ష్యంగా బడ్జెట్

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047వరకు వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.. తాజాగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే భారత్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మోదీ కృషి చేస్తున్నారని చెప్పారు.. ఏఐ జనరేషన్ నడుస్తున్న పరిస్థితుల్లో కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నామని స్పష్టం చేశారు.. స్వాతంత్ర్యాన్ని సిద్ధించాక కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పరిపాలించింది. ప్రపంచంలోనే భారత్ మూడోవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.. ఇది భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని రూపొందించిన బడ్జెట్ అని.. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని చెప్పారు.. కొంత మంది వ్యక్తులు బడ్జెట్ ను విమర్శిస్తున్నారని.. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారు.. 5 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు ఇచ్చామని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.. ఆత్మ నిర్భర భారత్ కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లు ఆధునికీకరించాం.. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో.. మూడు హైదరాబాద్ కే కేంద్రం ఇచ్చింది.. కొన్ని పార్టీల నాయకులు తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. తెలంగాణ ప్రజల పట్ల మోదీకి ప్రేమ ఉంది.. మోదీపైన తెలంగాణ ప్రజలకు ప్రేమ ఉంది.. వీబీ జీ రామ్ జీ వల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేశారని తప్పుడు ప్రచారం చేశారు.. వీబీ జీ రామ్ జీకి బడ్జెట్లో గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## వాచ్‌మెన్‌కు మత్తుమందు ఇచ్చి చోరీ

**జూబ్లీహిల్స్‌లో ఘరానా దొంగతనం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆ ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. రూ.20 లక్షలు విలువ చేసే బంగారం, డైమండ్స్ దోచుకెళ్లారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలను పోలీసులు ఏర్పాటు చేశారు. నందగిరి హిల్స్ నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ వరకు సీసీ టీవీలను పరిశీలించారు. మొదటగా.. ఆ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉన్న వాచ్‌మన్‌కు మత్తుమందు కలిపి ఇచ్చారు. ఆ తర్వాత ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లేలా చేశారు. వాచ్‌మన్ మత్తులోకి జారుకోగానే దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంటి లాకర్‌లోని బంగారు ఆభరణాలు మొత్తం ఎత్తుకెళ్లారు. ఈ చోరీ కేసులో నలుగురు నేపాలీలను ప్రధాన అనుమానితులుగా భావిస్తున్నారు పోలీసులు. బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. దొంగల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దొంగలు నగరం విడిచి వెళ్లకుండా విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనూ ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల జాబితాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. నగరంలో నేపాలీ గ్యాంగ్‌ల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా పని మనుషులు, వాచ్‌మెన్‌లను నియమించే సమయంలో వారి ఆధార్ కార్డులు, పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుంది

**ప్రచారంలో మంత్రి దామోదర రాజనర్సింహ**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 6 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి ప్రధాన పార్టీలు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుందని అన్నారు. ప్రచారంలో అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ... ఓటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం దగ్గర రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు దామోదర రాజనర్సింహ. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 75శాతానికి పైగా గెలుస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. సీఎం పని తీరుతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు రాజనర్సింహ.

## 15 నుంచి ఏడుపాయలలో

# శివరాత్రి జాతర

**మెదక్, ఫిబ్రవరి 6 :** అత్యంత వైభవంగా జరిగే రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతరకు ముహూర్తం ఖరారైంది. ఏడు పాయల మధ్య వెలిసిన ఆ వనదుర్గమ్మ కు శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం , ఆలయ కమిటీ సర్వ సిద్ధం చేస్తోంది. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి, అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రానికి ఏటా కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా జాతరలో భాగంగా మొదటి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకోనున్నారు. రెండో రోజైన ఫిబ్రవరి 16న జాతరలోనే ప్రధాన ఘట్టమైన 'బండ్ల ఉత్సవం' అత్యంత కోలాహలంగా సాగుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదర్శనగా తిరుగుతూ మొక్కులు తీర్చుకుంటారు. ఆఖరి రోజైన ఫిబ్రవరి 17న రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగుస్తుంది. ఈ జాతరకు కేవలం మెదక్ జిల్లా నుంచే కాకుండా సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ , పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా సుమారు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ జనసమూహానికి



అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు స్నానాల సమయంలో ఇబ్బంది కలగకుండా మంజీరా నదిలోకి నీటిని విడుదల చేయడంతో పాటు, ఘాట్ రోడ్ల మరమ్మతులు, బారికేడ్ల నిర్మాణం , తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. రవాణా సౌకర్యం కోసం తెలంగాణ ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడపనుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, భారీ పోలీస్ బందోబస్తును కూడా మోహరిస్తున్నారు. వనదుర్గమ్మ ఆశీస్సుల కోసం వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## పార్టీలో తన వర్గాన్ని దూరం పెట్టారు

- రాజకీయంగా దెబ్బకొట్టేందుకు యత్నాలు
- కాంగ్రెస్ తీరుపై జీవన్ రెడ్డి ఆవేదన

**జగిత్యాల, ఫిబ్రవరి 6 :** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో తన వర్గానికి సీట్లు కేటాయించకుండా పక్కకు పెట్టడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా తన మెడ నరకడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన భుజాలుగా ఉన్న వ్యక్తులను తనకు దూరం చేశారని చెప్పారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రచారం సందర్భంగా పార్టీకి చెందిన



మహిళలు, కార్యకర్తలతో ఆయన తన బాధను చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాంతో వారు జీవన్‌రెడ్డిని ఓదార్చారు. మున్సిపాలిటీలో తాము మీ వర్గాన్ని గెలిపించి తీరుతామని చెప్పారు. కాగా చట్టసభలకు ఏ పార్టీ తరఫున గెలిస్తే ఆ పార్టీలోనే ఉండాలని గతంలో రాహుల్‌గాంధీ చెప్పిన విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఆయన పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో చెప్పారని, కానీ ఆయనే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వేరే పార్టీల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్లను ఓటుతో కొట్టాలని తాను అంటున్నానని చెప్పారు. తన వర్గం వారికి కాంగ్రెస్ సీట్లు నిరాకరించడంతో కొన్ని వార్డుల్లో స్వతంత్ర్యులుగా బరిలో దిగిన తన వర్గం వారి తరఫున జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి.. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**నల్లగొండ, ఫిబ్రవరి 6 :** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది.

## 12న దేశవ్యాప్త కార్మిక సమ్మె

**విజయవంతానికి కృషి చేద్దామన్న దాస్యం**

**హనుమకొండ, ఫిబ్రవరి 6 :** ఈనెల 12న జరిగే కార్మిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఉమ్మడి సన్నాహక సమావేశాన్ని శుక్రవారం హనుమకొండ అశోకా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం రైతు, కార్మిక, ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు, ఉద్యోగులకు పనిభారం పెంచి, వేతనాలు తగ్గించి శ్రమ దోపిడీ చేసేందుకు పెట్టుబడిదారుల కుట్రలకు కేంద్రం వత్తాసు పలుకుతూ నాలుగు లేబర్ కోడ్స్?ను తీసుకొచ్చిందని వివరించారు. రైతుల స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. అసంఘటిత, సంఘటిత కార్మిక సంఘాలన్నీ కలిసి ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ, బీఆర్టీయూ, టీఎన్టీయూసీ, ఐఎఫ్ టీయూ, ఏఐసీటీయూ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

**కనీస వేతనాల అమలుకు డిమాండ్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 :** కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెఎ÷-టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

## నెయ్యి కల్తీపై నాలుగు నివేదికలు

- కల్తీ రిక్రూట్‌మెంటును చేసిన జగన్
- హోంమత్రి అనిత ఎద్దేవా

**అమరావతి, ఫిబ్రవరి 6 :** రాష్ట్రంలో కల్తీ రిక్రూట్‌మెంట్ బోర్డును జగన్ స్థాపించారని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. కల్తీ పాలనతో మహాపాపం చేసి ఎదురుదాడి చేయడానికి సిగ్గనిపించట్లేదా అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒకటి కాదు రెండు కాదు నాలుగు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందులో సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదిక 2022లో వైకాపా హయాంలో వచ్చిందే అన్నారు. సీఎఫ్‌టీఆర్‌ఐతో పాటు ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ, సిట్ నివేదికలు అన్నీ కల్తీని ధ్రువీకరించాయని స్పష్టం చేశారు. జంతు కొవ్వు అవశేషాలు నిర్ధారించే సామర్థ్యం తమ వద్ద లేదని మాత్రమే ఎన్‌డీఆర్‌ఐ చెబితే.. దానిని పట్టుకుని జంతుకొవ్వు లేదని ప్రచారం చేసుకుంటారా అని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదనటానికి తాడేపల్లి ప్యాలెస్‌లో ముద్రించే సాక్షి కరపత్రం కాకుండా మరేదైనా నివేదిక వైకాపా వద్ద ఉందా అని ప్రశ్నించారు. టాయిలెట్ క్లీనింగ్‌కు వాడే 'లబ్సా' అనే రసాయనం వాడి మహా అపచారానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయ్ హత్యకు ముందు ఎలాంటి మైండ్ గేమ్ ఆడారో.. కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ అలాంటి మైండ్ గేమ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఇలాంటి వారిని రాజకీయాల్లో లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని హోం మంత్రి అన్నారు. ఇంత జరిగినా కనీసం పాశ్చాత్తాపం ప్రకటించడం లేదన్నారు. ఎదురుదాడితో ఏం సాధిస్తారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆమె అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు భక్తులు తిరుమలకు రావాలంటే అనుమానించే పరిస్థితి ఏర్పడిందని, జగన్ తప్పులు చేసి తమపై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దుర్మార్గాలు చేసి తిరిగి ఎదురుదాడి చేస్తున్నారని, శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని అనిత విమర్శించారు.

# బానిస భావజాలంలో విమర్శల జోరు!



**గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి.**

నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు.

అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్‌ల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు.

నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు.

అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో పేర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్


- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 6 :** కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోస పోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

## ఆదాయ పన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత



**చెన్నై, ఫిబ్రవరి 6 :** మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్ను దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారు లు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# మిర్చి రైతులకు మంచి రోజులు

## వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

**వరంగల్, ఫిబ్రవరి 6 :** మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.



# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# పులి జాడ కోసం వెతుకులాట

- కెమెరా ట్రాప్స్.. థర్మల్ డ్రోన్‌లతో పరిశీలన
- నిడిగొండ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి



**జనగామ, ఫిబ్రవరి 6 :** మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయలుదేరిన మగ పులి లింగాలఘణపురం మండలం కుందారం శివారుకు చేరుకున్నట్లు అటవీశాఖాధికారులు గుర్తించారు. బుధవారం రాత్రి కుందారం శివారులో సంచరించినట్లు స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ వన్యప్రాణుల సంరక్షణా విభాగానికి సమాచారాన్ని చేరవేశారు. దీంతో గురువారం కుందారం చేరుకున్న అటవీశాఖాధికారులు పులి తిరిగిన ప్రదేశాన్ని పాదముద్రల (పగ్ మార్క్స్) ఆధారంగా పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు నిర్ధారించారు. పదిరోజులుగా యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా రెండు రోజుల కిందట జనగామ జిల్లాలోకి ప్ర వేశించింది. మొదట బచ్చన్నపేట మండలంలోకి ప్రవేశించి తిరిగి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు, శారాజీపేట మీదుగా జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ నుంచి బుధవారం నాటికి కుందారం శివారులోకి ప్రవేశించింది. అప్పటికే పగ్‌మార్క్స్ ద్వారా పులి ట్రాకర్‌ను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కచ్చితమైన కదలికలను తెలుసుకు నేందుకు కెమెరా ట్రాప్స్, థర్మల్ డ్రోన్స్‌తో అన్వేషిస్తుండటం గమనార్హం. కాగా, పులి సంచారం నేపథ్యంలో జిల్లా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి ఎక్కడి నుంచి ఎటు వైపు వెళ్తుందో అర్థంకాక బావుల వద్ద ఉన్న డెయిరీ ఫామ్‌లు, పాడిగేదెలతో పాటుగా ఇతర ప శువులను కాపాడుకునేందుకు రైతులు కంటిమీద కును కు లేకుండా అష్టకష్టాలు పడుతున్నారు. అయితే కుందారం మీదుగా రఘునాథపల్లి మండలం నిడిగొండ వైపుకు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి నిర్ధారించారు. మరోవైపు పులికి ఎలాంటి హాని కలగకుండా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోకుండా సురక్షితంగా పులిని బంధించేందుకు అటవీశాఖాధికారులు శ్రమిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా నిడిగొండ, శ్రీమన్నారాయణపురం, బానాజీపేట, రఘునాథపల్లి, కన్నాయిపల్లి, గబ్బేట గ్రామాల్లో టాంటాం వేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సయ్యద్ ఇజాజ్ అహ్మద్, రమేశ్, లింగాలఘణపురం బీట్ ఆఫీసర్ రమేశ్, సెక్షన్ ఆఫీసర్ శోభారాణితో పాటుగా టైగర్ ట్రాకర్స్ పాల్గొన్నారు.

# భారత్-ఈయూల మధ్య నిస్సాక్షిక వాణిజ్య ఒప్పందం

- భారత్ - ఈయూ ఎఫ్‌టీఏ: ప్రపంచంలో అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య వేదిక
- రాజేశ్ అగర్వాల్

**క్రీస్తు పూర్వం 250 నాటి నుంచే ఐరోపాతో భారత్‌కు సుసంపన్నమైన వాణిజ్య సంబంధాలున్నాయి. సుప్రసిద్ధమైన పట్టు మార్గం కన్నా (సిల్క్ రోడ్) కన్నా కూడా ప్రాచీనమైనది కావడం గమనార్హం. తర్వాతి రెండు వేల ఏళ్ల కాలంలో అత్యధిక భాగం.. భారతీయ మస్లిన్ వస్త్రాలు, పత్తి, హస్తకళలు, సుగంధ ద్రవ్యాలు, పచ్చలు, రత్నాలు అంతర్జాతీయ వాణిజ్యంలో అత్యంత ఆదరణ పొందిన వస్తువులుగా నిలిచాయి. వీటిలో సింహభాగం ఐరోపా దేశాలకే ఎగుమతి అయ్యేవి. ప్రతిగా, ఈ అద్భుత వస్తువులకు చెల్లింపుల రూపంలో మన దేశంలోకి బంగారం, వెండి వెల్లువలా వచ్చి చేరేవి. ఆ స్వర్ణయుగంలో భారత్ -- ఐరోపా వాణిజ్యం అత్యున్నత స్థాయికి చేరి, భారీగా విస్తరించింది.**

ఈ సంబంధాలను సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో పటిష్టం చేసేందుకు 2007లో ప్రయత్నాలు మొదలయ్యాయి. అయితే, పలు అంశాలపై ఇరు పక్షాల మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాల కారణంగా 2013లో ఈ చర్చలు నిలిపివేయాల్సి వచ్చింది. 2022లో ఈ చర్చలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎన్నో సవాళ్లు, సంక్లిష్టతలు ఉన్నప్పటికీ.. ఇద్దరు అగ్రనేతల దృఢమైన నిబద్ధత, దార్శనిక నాయకత్వం వల్లే ఈ చర్చలు విజయవంతంగా పూర్తయ్యాయి. ముఖ్యంగా, అంతకంతకూ బలహీనపడుతున్న ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక క్రమంలో, ఇరుపక్షాల నడుమ చర్చల ద్వారా కుదుర్చుకున్న ఈ ఒప్పందం.. నియమాల ప్రాతిపదికన వాణిజ్య సంబంధాలకు పునరుద్ఘాటనలా నిలుస్తుంది. ఇందులోని అనేక విషయాంశాల పరిధి, విస్తృతి మాత్రమే కాదు... ఇరు పక్షాలకూ అత్యంత కఠినమైన, సంక్లిష్ట సవాళ్లుగా మారిన అంశాలపై ఏకాభిప్రాయమే ఈ ఒప్పందాన్ని చరిత్రాత్మకంగా నిలిపింది.

## అత్యంత ప్రభావవంతమైన వాణిజ్య ఒప్పందం:

భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బహుశా ఇటీవలి కాలంలో కుదిరిన అత్యంత ప్రభావవంతమైన వాణిజ్య ఒప్పందం. దాదాపు 200 కోట్ల ప్రజలు, 28 దేశాలతో.. ప్రపంచంలో అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో ఒకటిగా నిలవబోతోంది. ఈ ప్రాంతం వాటా ప్రపంచ జీడీపీలో 25 శాతంగా ఉండడం విశేషం. అంతేకాకుండా సమస్యలూ, ఆందోళనలను పరిష్కరించే విధానంలో ఈ ఒప్పందం ఆధునికంగా, సరికొత్తగా ఉంది. వాణిజ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడా



నికి అవసరమైన పలు తాజా, ముఖ్యమైన విభాగాలూ, విధాన నిబంధనలూ ఈ ఒప్పందంలో ఉన్నాయి. వస్తువులు, సేవలు రెండింటిలోనూ ఉన్న మార్కెట్ లభ్యత, నియంత్రణ అవరోధాల పరిష్కారం కోసం ఈ ఒప్పందం ఒక సరికొత్త నమూనాను రూపొందించింది. ఇది సాంప్రదాయక పద్ధతులకు వినూత్న అంశాలను జోడించి వాటిని మరింత బలోపేతం చేస్తుంది. ఉదాహరణకు– ఈ ఒప్పందంలోని ఉత్పాదక స్థాన నిర్ణయ నియమాల (రూల్స్ ఆఫ్ ఆరిజిన్) అధ్యాయం ప్రకారం.. భాగస్వామ్య దేశాల్లో భారీ స్థాయిలో ప్రాసెసింగ్ లేదా ఉత్పత్తి జరిగిన వస్తువుల విషయంలో మాత్రమే 'ఉత్పాదక దేశం (కంట్రీ ఆఫ్ ఆరిజిన్)' హోదా లభిస్తుంది. ఇప్పటికే ఉన్న, సరికొత్త సరఫరా వ్యవస్థలకు అనుగుణంగా రూపొందించిన వివరణాత్మక, సంక్లిష్ట ఉత్పత్తుల వారీ నిబంధనల ద్వారానే ఇది సాధ్యమవుతుంది. అలాగే మేధో సంపత్తి హక్కుల రక్షణను కొనసాగిస్తూనే.. సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సమాచార వినిమయాలను ప్రోత్సహించడంపై ఈ ఒప్పందం ప్రత్యేకంగా దృష్టి సారించింది.

## వస్తువులు, సేవల్లో మార్కెట్ లభ్యత:

ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం ఇరు దేశాల విశాలమైన, విస్తృతమైన మార్కెట్లను పరస్పరం అందుబాటులోకి తెచ్చుకోవడం. ఈ ఒప్పందం వల్ల భారత్ ఎగుమతి చేసే వస్తువుల్లో 99 శాతం వస్తువులకు ఐరోపా మార్కెట్‌లో చోటు దక్కుతుంది. అందులో 90 శాతం వస్తువులపై ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన తక్షణమే సుంకాల నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. ముఖ్యంగా జౌళి – దుస్తులు, తోలు ఉత్పత్తులు, రత్నాలు – ఆభరణాలు, కలప – హస్తకళలు, సముద్ర ఉత్పత్తుల వంటి కార్మికులు ఎక్కువగా ఆధారపడి ఉన్న రంగాలు ఈ ఒప్పందం ద్వారా ముందుగా ప్రయోజనం పొందుతాయి. రసాయనాలు, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఖనిజ రంగాలు తమ ఎగుమతులను అత్యంత శక్తిమంతమైన ఈయూ ఉమ్మడి మార్కెట్‌కు విస్తరించుకోవడానికి ఈ ఒప్పందం అవకాశాన్నిస్తుంది. అదే సమయంలో ఐరోపా సమాఖ్యకు చెందిన ఆటోమొబైల్స్‌కు భారత్ తన మార్కెటులో అవకాశం కల్పించినప్పటికీ.. ఇది టారిఫ్ కోటాల ద్వారా దశలవారీగా, క్రమబద్ధమైన రీతిలోనే జరుగుతుంది. అలాగే, ఐరోపా దేశాల వైన్ ఉత్పత్తులకు భారత్ ఇస్తున్న రాయితీలు.. ఇక్కడి దేశీయ పరిశ్రమ ప్రయోజనాలను కాపాడుతూ.. అధిక ధరల విభాగంలో పోటీని ప్రోత్సహించేలా ఉన్నాయి.

భారత్ – ఈయూ వాణిజ్య సంబంధాల్లో సేవా రంగం అత్యంత సమ–ర్థమైన అంశం. ఈ ఒప్పందం కింద ముందెన్నడూ లేని విధంగా, ఐరోపా సమాఖ్య నుంచి ఏకంగా 144 సేవా రంగాల్లో భారత్‌కు హామీలు లభించాయి. దీనికి తోడు ఒప్పందంలోని 'మొబిలిటీ' అధ్యాయం వల్ల నిపుణులు, ఒప్పంద సేవల సరఫరాదారుల తాత్కాలిక ప్రవేశం, నివాసం మరింత సులభతరమవుతుంది. దీంతో భారతదేశపు ప్రతిభావంతులైన సేవా నిపుణులు ఐరోపా మార్కెట్‌లో తమ ఉనికిని చాటుకోవడానికి వీలవుతుంది. ఆర్థిక సేవలపై ఉన్న అనుబంధ విభాగం.. ఎలక్ట్రానిక్ చెల్లింపు వ్యవస్థల్లో భారత్ -- ఈయూ మధ్య మరింత విస్తృత భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తుంది. ఇందులో భాగంగా యూపీఐ వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థల్లో భారత సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయుష్, సంప్రదాయ వైద్య నిపుణులు ఐరోపా యూనియన్ దేశాల్లో తమ సేవలను అందించేందుకు మరింత భరోసాతోటి కూడిన అవకాశాలను ఈ ఒప్పందం కల్పిస్తుంది.

## స్వేచ్ఛాయుత, న్యాయబద్ధమైన వాణిజ్యానికి ప్రోత్సాహం:

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. రెండు భారీ మార్కెట్ల మధ్య మరింత స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన, పరస్పర ప్రయోజనకరమైన సంబంధాలను పెంపొందించడానికి కృషి చేస్తుంది. అలాగే, ఇందులోని 'వాణిజ్యం – సుస్థిరాభివృద్ధి' అధ్యాయం.. పర్యావరణ, సామాజిక సుస్థిరతకు సంబంధించిన అంశాల్లో ఒక సరికొత్త సహకార నమూనాను ఆవిష్కరిస్తుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాన్ని ఈ అధ్యాయం సమగ్రంగా మిళితం చేస్తుంది. అలాగని, ఇరు దేశాల్లోని కార్మిక లేదా పర్యావరణ ప్రమాణాలు ఒకేలా ఉండి తీరాలంటూ బలవంతంగా ఏకీకృతం చేసేందుకు ప్రయత్నించదు. ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం విధానపరమైన చర్చలు, సాంకేతిక సహాయం, ఆర్థిక సాధనాలు – వనరుల సమీకరణ. నిర్దేశిత విధానపరమైన చర్యలు లేదా నిర్దిష్ట ఉత్పత్తులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవడం కోసం.. సత్వర ప్రతిస్పందన యంత్రాంగం, నిబంధనల ఉల్లంఘన జరగకపోయినా చేసే ఫిర్యాదులు, ప్రత్యేక అనుబంధ విభాగాల వంటి వ్యవస్థలపైనా చర్చలు జరిపి ఇరుపక్షాలూ ఒక ఒప్పందానికి వచ్చాయి.

పాడి, వ్యవసాయ రంగం వంటి కీలక భాగస్వామ్య రంగాల్లో వ్యక్తమవుతున్న ఆందోళనలనూ, సున్నితమైన అంశాలను విస్మరించకుండా.. మార్కెట్ లభ్యత విషయంలో ఉన్నతమైన లక్ష్యాలను సాధించడం నిజమైన సవాలుగా నిలిచింది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల ఆదాయం, జీవనోపాధి విషయాల్లో ఆందోళనలపై మేం ఎంతగానో ఆలోచించాం. నిజం చెప్పాలంటే, ఈ విషయంలో ఈయూ కూడా అవసరమైన మేరకు ఎంతో సౌలభ్యాన్ని ప్రదర్శించింది.

## భారత ఎఫ్‌టీఏ వ్యూహానికి మరింత బలం:

సరఫరా వ్యవస్థలో ఆటంకాలు ఎదురవుతున్న సమయమిది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కుదిరిన భారత్ -- యూకే ఎఫ్‌టీఏ, ఈఎఫ్‌టీఏ, ఇతర సమగ్ర వాణిజ్య ఒప్పందాల ద్వారా లభించే ప్రయోజనాలకు.. భారత్ – ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరింత బలాన్ని చేకూరు–స్తుంది. 2021 నుంచి భారత్ 9 సమగ్ర వాణిజ్య ఒప్పందాలను విజయవంతంగా కుదుర్చుకుంది. కొన్ని నెలల్లో మరిన్ని కీలక ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకునే దిశగా చర్చలు నడుస్తున్నాయి. భారత నూతన ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాలను మరింత వేగవంతం చేసే దిశగా.. భారత్ – ఈయూ వాణిజ్య ఒప్పందం ఉత్ప్రేరకంగా నిలుస్తుంది.

ముఖ్యంగా అనిశ్చితి, ఒడుదుడుకులతో కూడిన నేటి ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో... మార్కెట్ లభ్యతను విస్తరించడం, సన్నిహిత ఆర్థిక ఏకీకరణను పెంపొందించడం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తినీ నిర్భరతనూ సాధించడంలో భారత్ – ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఒక కీలక ముందడుగు. ఆర్థిక చరిత్రకారులు పేర్కొన్నట్టుగా -- పారదర్శకమైన, నిబంధనలతో కూడిన, అంచనానుకూలమైన చట్టపరమైన ఏర్పాట్లు, సంస్థల ప్రాతిపదికపై దేశాల మధ్య వాణిజ్యం జరిగితేనే.. ఆర్థిక సమృద్ధిని అత్యుత్తమ స్థాయిలో సాధించవచ్చు. కాలపరీక్షకు నిలిచిన ఈ సూత్రాన్ని భారత్ – ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మరోసారి గుర్తు చేస్తోంది.



(రచయిత, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వాణిజ్య విభాగం కార్యదర్శి)

---



## తెలంగాణాలో బోనాలు జాతరలు ఆధ్యాత్మిక వాతావరణానికి చిహ్నాలు

- ఆర్‌కె ఫౌండేషన్ చైర్మన్ కల్వగడ్డ రాజ్ కుమార్
- భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బోనాలు జాతరకు లక్ష రూపాయల విరాళం

**పటాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** మల్లికార్జున కురుమ సంఘం కొల్లూరు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ నెల ఫిబ్రవరి 7వ తారీకు నుండి పదవ తారీకు మంగళవారం వరకు కొల్లూరు గ్రామంలో భ్రమరాశీబికా మల్లికార్జున స్వామి జాతర బోనాల మహోత్సవాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ఫిబ్రవరి 9వ తారీకు సోమవారం నుండి 11 వ తారీకు బుధవారం వరకు రేణుక ఎల్లమ్మ కళ్యాణము బోనాలు జాతర జరుగుతున్నాయి. ఈ బోనాలు జాతరల సందర్భాన్ని పురస్కరించుకొని, సంఘం పెద్దలు గ్రామస్తులు కలిసి 263 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ గడ్డ రాజ్ కుమార్ ను ఆత్మీయంగా కలిసి ఈ జాతరకు ఆహ్వానించడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన రాజ్ కుమార్ ఈ బ్రమరాంబిక కళ్యాణ మహోత్సవానికి తనవంతుగా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది. తప్పకుండా ఈ జాతర మహోత్సవానికి రావాలని సంఘం పెద్దలు ఆహ్వానించి వెళ్లడం జరిగింది.



## కాలభైరవ స్వామిని సందర్శించుకున్న ఎల్లారెడ్డి ఆర్డీఓ


**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఈసన్నపల్లిలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు, అర్చకులు అనంతరం వారికి సన్మానించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు , ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## నేడు సీఎం రాకతో వికారాబాద్ జిల్లాలో ట్రాఫిక్ ఆంక్షలు

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** నేడు వికారాబాద్ జిల్లా పరిధిలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను పురస్కరించుకొని దోమ మండల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. సభకు వచ్చే రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఉదయం 9:00 నుండి రాత్రి 7:00 గంటల వరకు తిమ్మాయపల్లి నుండి ఊట్పల్లి మీదుగా పరిగికి వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో దోమ నుండి పరిగి, గడిసింగపూర్ వైపు వెళ్లే ప్రయాణికులు బాస్ పల్లి, బొంపల్లి మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా, భద్రతా కారణాల దృష్ట్యా తీసుకున్న



ఈ నిర్ణయానికి వాహనదారులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. పరిగి నుండి దోమ వెళ్లే వారు కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలని ఎస్పీ కోరడం జరిగింది.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి

### ఎండి ఆర్ యువసేన సభ్యులు

**పటాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రుద్రారం 26వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డే రాజు గెలుపు కోసం ఎండీఆ ర్ యువసేన సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి , సత్తి రెడ్డి , మన్నె రాజు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి వడ్డే రాజు ని గెలిపించాలి అని పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో బి ఆర్ ఎస్ తప్పక విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఎం డి ఆర్ యువసేన నాయకులు తెలిపారు.



## చైనాకు వెళ్తున్న నౌక..

### మర్చంట్ నేవీ అధికారి అదృశ్యం

**న్యూఢిల్లీ :** మారిషస్ సమీపంలో ఓ నౌకలో విధుల్లో ఉన్న భారత్‌కు చెం దిన మర్చంట్ నేవీ అధికారి అదృ శ్యమయ్యారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆ అధికారిని ఒడిశాకు చెందిన సార్థక్ మహాపా త్రోగా గుర్తించారు. బాధితుడి కుటుం బసభ్యులు పేర్కొన్న వివరాల ప్రకా రం.. గతేడాది జులైలో ఒక ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీలో సార్థక్ ఉద్యోగంలో చేరారు. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగివస్తోంది. ఫిబ్రవరి 2న తల్లిదండ్రులు, స్నేహితులతో అతడు వీడియో కాల్‌లో మాట్లాడాడు. తర్వాత రోజు అతడిని సంప్రదించేందుకు బాధితుడి తల్లి ప్రయత్నించగా సాధ్యపడలేదు. సార్థక్ కన్పించడం లేదని ఆ తర్వాత షిప్పింగ్



కంపెనీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. అతడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై బాధితుడి తల్లి స్పందిస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని, తమ కుమారుడిని త్వరగా ఇంటికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై త్వరగా విచారణ ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించాయి. ఇక, సార్థక్ ఫిబ్రవరి 3న తన క్యాబిన్‌లోకి వెళ్లినట్లు రికార్డుల్లో ఉందని కంపెనీ అధికారులు తెలిపారు. నౌక మొత్తం గాలించినా అతడి ఆచూకీ తెలియరాలేదన్నారు. సముద్ర ప్రాంతంలో తనిఖీలు ప్రారంభించామన్నారు.

---



## మహాశివరాత్రి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి మహా పుణ్యక్షేత్రం నందు మహా శివరాత్రి జాతర వాల్ పోస్టర్స్ పెళ్లి పత్రికలు ఆలయ కమిటీ ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గండూరి మురళి, ఆలయ కమిటీ అధ్యక్షులు నా రెడ్డి మహిపాల్ రెడ్డి , ఉపాధ్యక్షులు గాండ్ల రవి, కార్యదర్శి పోతుల భాస్కర్ రెడ్డి , కోశాధికారి చిదుర నరేష్ , గౌరవ అధ్యక్షులు బండి పోచయ్య, గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉపాధ్యక్షులు గంద్ర అంజయ్య , నా రెడ్డి రాజిరెడ్డి, గంద్ర నర్సింలు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు వినియోగించుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియాను https://play.google.com/store/apps/details?id=com.org.agri. యాప్ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా మండలాల పరిధిలోని యూరియా అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ షాపుల నుండి యాప్ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా బుకింగ్ ఐడి నెంబర్ తో పాటు రైతు పట్టాదారు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తోపాటు స్లాట్ బుకింగ్ అయినా షాప్‌కి వెళ్లి యూరియా తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలోని రైతులు యూనియను ఇకనుండి యాప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. రైతులందరూ యాప్ను డౌన్లోడ్ చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ తనిఖీ లో వికారాబాద్ వ్యవసాయ అధికారి ప్రసన్నలక్ష్మి, వెంకటేశం పాల్గొన్నారు.

# రెడ్డిపేట్ ఎల్లమ్మ గుడిలో దొంగతనం

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డి పేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడిలో గుర్తుతెలియని దొంగలు గుడి తాళం పగలగొట్టి అమ్మవారి వెండి ముక్కుపుడక, హుండీలోని నగదు దొంగలించకపోయినారని, ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు, బూర సాయ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై తెలిపారు.



# ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** ప్రజల అభివృద్ధే లక్ష్యంగా నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు సురేందర్, ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని ఆయన తెలిపారు. కేశవ నగర్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలో ఎప్పుడూ అండగా నిలుస్తుందని పల్లపు సురేందర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం ఆహారాన్ని తనిఖీ చేసిన గ్రామ యువకుడు

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని పుల్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మహేందర్ రెడ్డి మధ్యాహ్న భోజనని విద్యార్థులతో పాటు కూర్చుని భోజనం చేయడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందో ఆయన ఆహారాన్ని భుజించి తెలుసుకున్నారు.

# పల్సర్ బైక్ దొంగతనం

**రామారెడ్డి రాజముద్రం న్యూస్ :** రామారెడ్డి మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన అధికం అరుణ్ కుమార్ గౌడ్ గారి పల్సర్ 150 సిసి టీఎస్ 17- 2045 బండిని ఇంటి ముందు పార్కు చేసుకొని పడుకొని తిరిగి ఉదయం చూసేసరికి ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించకపోయారు, వారి ఇంటి దగ్గర గల పెద్దమ్మ గుడి తాళాలు పగలగొట్టి ఉండిలో గల కొంత నగదును ఎత్తుకెళ్లారు అని ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్టు తెలిపారు.



# ఆళ్ళపల్లి ఎస్సీ కాలనీలో ఫ్రై డే డ్రై డే

## పీహెచ్.సీ వైద్యాధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో అవగాహన

**ఆళ్లపల్లి, రాజముద్ర న్యూస్ :** ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్.సీ) వైద్యాధికారి డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నీటిని నిల్వ చేసుకునే పాత్రలు, ట్యాంకులు, డ్రమ్‌లు, కూలర్లు, పూల కుండీలు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ఖాళీ చేయాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ, నిల్వ నీటిలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గునియా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా దోమల నివారణలో కీలక పాత్ర పోషించవచ్చని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, అనవసరంగా నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అవగాహన పత్రాలు పంపిణీ చేయడంతో పాటు, దోమల పెరుగుదలను అడ్డుకునే చర్యలను ప్రత్యక్షంగా చూపించారు. అలాగే కాలనీలోని ప్రజలతో చర్చించి, ఆరోగ్య సమస్యలపై సందేహాలను నివృత్తి చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి మంచి సహకారం అందిస్తూ, తమ ఇళ్ల పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని పీహెచ్.సీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్.సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసన్నపల్లి నుండి మద్దికుంట వరకు రోడ్డు గుంతలు పూడ్చుట

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి నుండి మద్దికుంట వరకు రోడ్డును ఇరుపక్కల క్లీన్ చేస్తూ గుంతలను పూడ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాండ్ర మనిషా రామస్వామి, ఉప సర్పంచ్ ముత్యాల రాజు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది

- మంత్రి పొంగులేటి
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల్లో జోరుగా ప్రచారం
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ధ్వజం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి దొరకు లేకపోయింది.కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19,18,31,32,17,14,16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం,బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది.ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు.గతంలో వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని పొంగులేటి గుర్తు చేశారు.

### సొంతింటి కల నెరవేరుస్తాం..

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడతలో ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని,ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామన్నారు.ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.కాగా పొంగులేటి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.మహిళలు హారతులతో స్వాగతం పలికారు.ఆయా వార్డుల అభ్యర్థులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు

ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్జన్ (మున్నా) ఆధ్వర్యంలో బీఆర్ఎస్,సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు,సుమారు 40 కుటుంబాలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి.స్వయంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# హెచ్-1బీ వీసాదారులు నగరాన్ని ఆక్రమించారు

## టెక్సాస్‌లో భారతీయులపై వివక్ష




**యూఎస్ :** అమెరికాలో టెక్సాస్ రాష్ట్రంలో జరిగిన ఓ సమావేశంలో అక్కడి భారతీయులు వివక్షకు గురయినట్లు తెలుస్తోంది. హెచ్-1బీ వీసా దారులు తమ నగరాన్ని ఆక్రమించారంటూ ఫ్రిస్కో నగరంలోని కౌన్సిల్ సమావేశంలో అక్కడి సంప్రదాయ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. అయితే, దీనికి హాజరైన భారతీయులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3న జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానిక పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. వాటి ప్రకారం.. ఫ్రిస్కో నగరంలో భారతీయుల సంఖ్య పెరిగిపోవడంపై కౌన్సిల్ సమావేశంలో మాట్లాడేందుకు రావాలని సోషల్ మీడియా కన్జర్వేటివ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు కైలీ కాంబెల్, మార్క్ పలాసియానోలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొందరు వ్యక్తులు యూఎస్‌కు మద్దతుగా ఉండే టోపీలు, మాస్క్‌లతో పాల్గొన్నారు. వారు హెచ్-1బీ వీసాకు, ఇక్కడి భారతీయులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్క్ పలాసియానో మాట్లాడుతూ.. ఇక్కడ భారతీయుల జనాభా పెరగడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇక్కడ వీసాల జారీలో మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. త్వరలో ఈ ప్రాంతం మొత్తం భారతీయులతో నిండిపోతుందని.. ఇప్పటికైనా అమెరికన్లు మేలుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన అమెరికన్ల ఉద్యోగాలను లాక్కొనే వీసా విధానానికి తాను, తన మద్దతుదారులు ఎప్పటికీ వ్యతిరేకమేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ వివక్షపూరిత వ్యాఖ్యలను సమావేశంలో పాల్గొన్న అనేకమంది ఇండో- అమెరికన్లు తీవ్రంగా ఖండించారు. హెచ్-1బీ వీసాల జారీలో జరుగుతున్న మోసాలను తాము వ్యతిరేకిస్తామని.. అయితే, ఇందుకు ఇక్కడి భారతీయులపై ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టారు. తాము ఇక్కడ జీవించడం వల్ల ఈ ప్రాంతానికి కూడా ప్రయోజనకరమని స్పష్టంచేశారు. నగరంలో నివసించే భారతీయులకు ఫ్రిస్కో మేయర్ జెఫ్ చెనీ మద్దతుగా నిలిచారు. కాగా, ఫ్రిస్కోలో భారతీయ మూలాలున్న జనాభా అధికం. ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం.. 2010లో 10 శాతంగా ఉన్న వీరి సంఖ్య ఇప్పుడు 33 శాతానికి పెరిగింది.



# పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

## 30 మందికి పైగా మృతి

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌లో భారీ ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. రాజధాని ఇస్లామాబాద్‌లోని షియాలకు చెందిన ఓ ప్రార్థనా మందిరం దగ్గర జరిగిన ఈ ఘటనలో 30 మందికి పైగా మృతి చెందారు. మరో 160 మందికి పైగా గాయపడినట్లు సమాచారం.ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ బృందాలు.. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ఇస్లామాబాద్‌లోని షెహజాద్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రార్థనా మందిరం గేటు దగ్గరకు చేరుకున్న ఓ సూసైడ్ బాంబర్.. ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ప్రార్థనల సమయంలో ఈ ఘటన జరగడంతో తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనకు పాల్పడింది ఎవరనే విషయం తెలియన ప్పటికీ.. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధమున్న ఓ విదేశీ పౌరుడు ఈ దాడికి పాల్పడినట్లు స్థానిక పోలీసు అనుమానిస్తున్నారు. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవకత్ మిర్జియేయెవ్ పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఇరాన్‌తో చర్చలు విఫలమైతే.. బలప్రయోగానికి కూడా వెనుకాడం

## వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్



**ఒమన్ :** ఒమన్ వేదికగా ఇరాన్- అమెరికాల మధ్య అణు చర్చలు ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో ఇరుదేశాలు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నాయా అని అంతా ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే బలప్రయోగానికి కూడా తమ దేశ అధ్యక్షుడు ట్రంప్ వెనుకాడబోరన్నారు. గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) విలేకరులతో మాట్లాడుతూ లీవిట్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒమన్ చర్చల్లో ఇరాన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకోవడం కోసం ట్రంప్ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అణు-రహిత ఇరాన్ డిమాండ్‌కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ క్రమంలో దౌత్యం సాధ్యం కాకపోతే.. ట్రంప్‌నకు మరిన్ని ఎంపికలు ఉన్నాయని హెచ్చరించారు. చర్చల నేపథ్యంలో ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. 'ఖమేనీ కలత చెందక తప్పదు' అని వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా.. రివల్యూషనరీ గార్డ్స్ స్థావరంలోని అండర్ గ్రౌండ్‌లో టెహ్రాన్ దీర్ఘశ్రేణి ఖొర్రామ్‌షహర్-4 క్షిపణులను మోహరించిందని స్థానిక మీడియా పేర్కొంది. అమెరికాకు చెందిన విమాన వాహక నౌకలు, యుద్ధనౌకలు, నిఘా విమానాలతో పాటు అనేకమంది అదనపు దళాలు ఈ ప్రాంతంలో ఇప్పటికే మోహరించిన సంగతి తెలిసిందే. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో వేలాది మంది ఆందోళనకారులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము జోక్యం చేసుకుంటామని టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ క్రమంలో అమెరికా యుద్ధనౌకలను ఆ దేశం దిశగా పంపించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఆ తర్వాత అణు చర్చలకు ఇరుదేశాలు అంగీకరించాయి. శుక్రవారం ఒమన్ వేదికగా ఇవి జరగనున్నాయి. ఇందులో అణు చర్చలతో పాటు మరికొన్ని విషయాలపై కూడా సమాలోచనలు జరపాలని టెహ్రాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్..

## ముగ్గురు మావోయిస్టులు మృతి

**గడ్చిరోలి :** మహారాష్ట్రలోని గడ్చిరోలి లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరుగుతున్న ఈ ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో నిన్న రాత్రి నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. ఇక, మావోయిస్ట్‌లతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాదవి (38) తీవ్రంగా గాయపడ్డారు. అతడిని హెలికాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించగా, అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా.. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.

# ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు..

## ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ :** ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

# వెంటనే ఇరాన్ వీడండి


## తన పౌరులకు అమెరికా అడ్వైజరీ

**యూఎస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగశాఖ జారీ చేసిన అడ్వైజరీ ఆందోళన కలిగిస్తోంది. 'వెంటనే ఇరాన్‌ను వీడండి' అంటూ యూఎస్ తన పౌరులను అప్రమత్తం చేసింది. "వెంటనే వీడటం వీలుకాకపోతే.. సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లండి. ఆహారం, నీరు, అత్యవసర ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోండి. మీ చుట్టుపక్కల ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు గమనించుకోండి" అంటూ అడ్వైజరీ జారీ అయింది. అయితే నెటిజన్లు కొందరు ఇది కొత్త అడ్వైజరీ కాదంటూ పోస్టులు పెడుతున్నారు. ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు ఎదుర్కొంటున్న ఇరాన్.. స్వదేశం లో జరిగిన భారీ నిరసనల నుంచి ఇంకా పూర్తిగా బయటపడలేదు. అడ్వైజరీకి ముందు ఆ దేశ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ మరోసారి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఓ వార్తాసంస్థతో ముఖాముఖిలో ఆయన మాట్లాడు తూ.. "ఖమేనీ చాలా కలత చెందక తప్పదు" అని పేర్కొన్నారు. దీంతో అమెరికా దాడులు చేస్తుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. రెండు దేశాల మధ్య అణు చర్చలు ప్రారంభం కానున్న తరుణంలో ఈ ప్రకటనలు రావడం గమనార్హం. ఒమన్‌లో జరగనున్న చర్చల్లో కేవలం అణు అంశాల పైనే కాకుండా, ఇతర విషయాల పైనా సమాలోచనలు జరపాలని ఇరాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన మార్కెట్ సూచీలు

దేశీయ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల ప్రకటన నేపథ్యంలో ఉదయం నష్టాల నుంచి సూచీలు కొద్దిమేర లాభపడ్డాయి. సెన్సెక్స్ 266 పాయింట్లు లాభపడి, 83,580 వద్ద స్థిరపడగా.. నిఫ్టీ 50 పాయింట్లు పెరిగి, 26,693 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 83,249 వద్ద ప్రారంభమై ఒక దశలో 83,612 వద్ద గరిష్ఠాన్ని తాకింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 36 పైసలు కోల్పోయి.. 90.70గా స్థిరపడింది. నిఫ్టీ సూచీలో ఐటీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌యూఎల్ షేర్లు రాణించగా.. టెక్ మహీంద్రా, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఆటో షేర్లు నష్టాలను చవిచూశాయి. ఆంథ్రోపిక్ కొత్త ఐటీ టూల్స్‌పై ప్రకటన చేయడంతో ఐటీ షేర్లలో నష్టాలు మరోరోజు కొనసాగాయి.








## డిజిటల్ మోసాల్లో రూ.25వేల వరకు పరిహారం

### ఆర్‌బీఐ ప్రతిపాదనలు

**ముంబయి:** డిజిటల్ మోసాల బారినపడే బాధితులకు ఊరట కలిగించేలా ఆర్‌బీఐ ఓ ప్రకటన చేసింది. చిన్న మొత్తంలో ఉన్న మోసపూరిత లావాదేవీల్లో కస్టమర్లకు జరిగిన నష్టానికి గానూ రూ.25వేలు వరకు పరిహారం ఇచ్చేలా ఓ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. "డిజిటల్ చెల్లింపుల భద్రతను పెంచడంపై మేం చర్చలు జరుపుతున్నాం. వినియోగదారుల రక్షణ నిమిత్తం మూడు ముసాయిదా మార్గదర్శకాలను రూపొందించాం. బ్యాంకుల్లో అనైతిక విక్రయాలను (మిస్‌సెల్లింగ్) అరికట్టడం, రుణాల రికవరీ - రికవరీ ఏజెంట్ల ప్రవర్తన, అనధికార డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీలలో వినియోగదారుల బాధ్యతను పరిమితం చేయడంపై ఈ మార్గదర్శకాలు ఉంటాయి. ఇక, చిన్న మొత్తంలో మోసపూరిత లావాదేవీలు జరిగిన కేసుల్లో బాధిత కస్టమర్లకు రూ.25వేలు వరకు పరిహారం ఇచ్చేలా ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొచ్చేలా ప్రతిపాదనలు చేశాం" అని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఇందుకు సంబంధించి ప్రజల అభిప్రాయాలను స్వీకరించేందుకు ఆ మార్గదర్శకాలను, ఫ్రేమ్‌వర్క్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకుల్లో అనైతిక విధానాల్లో విక్రయించే ఆర్థిక సేవలు, ఉత్పత్తుల వల్ల కస్టమర్లతో పాటు బ్యాంకింగ్ సంస్థలు కూడా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆర్‌బీఐ గవర్నర్ ఈ సందర్భంగా తెలిపారు. బ్యాంకు కౌంటర్ల వద్ద విక్రయించే ఈ థర్డ్ పార్టీ ఉత్పత్తులు, సేవలు కస్టమర్లకు ఎంతవరకు అవసరమో, ఎంతవరకు భద్రమైనవి అనే వాటిపై ప్రమాణాలు నిర్దేశించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వాటి అడ్వర్టైజింగ్, మార్కెటింగ్, సేల్స్‌పై సమగ్ర ఆదేశాలు జారీ చేయాలని నిర్ణయించినట్లు సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.




# యువ భారత్ సూపర్ 'సిక్సర్'

## అండర్-19 వన్డే ప్రపంచ కప్ మనదే..

**హరారే:** అండర్-19 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో టీమ్‌ఇండియా అదరగొట్టింది. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లిన యువ భారత్.. తుది పోరులోనూ అదే దూకుడును ప్రదర్శించింది. ఇంగ్లాండ్‌పై 100 పరుగుల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. దీంతో అండర్-19 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను ఆరోసారి చేజిక్కించుకుంది. భారత్ నిర్దేశించిన 412 పరుగుల భారీ లక్ష్యం ముందు ఇంగ్లాండ్ తేలిపోయింది. 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఫాల్కనర్ సెంచరీ (115) పోరాటం సరిపోలేదు. బెన్ డాకిన్స్ 66, బెన్ మేయెస్ 45, థామస్ రేవ్ 31 పరుగులు చేశారు. భారత బౌలర్లలో అంబరీష్ 3, దీపేశ్ 2, కనిష్క్ 2 వికెట్లు తీయగా.. ఖిలాన్ పటేల్, ఆయుష్ మాత్రే తలో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన యువ భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. వైభవ్ సూర్యవంశీ (175) మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి ముందు యంగ్‌ఇండియా భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఓపెనర్ ఆరోన్ జార్జ్(9) స్వల్ప స్కోరుకే వెనుదిరగ్గా.. మరో ఓపెనర్ సూర్యవంశీ మాత్రం అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే అర్ధ శతకం(53)తో రాణించగా.. అభిజ్ఞాన్ కుందు(40), వేదాంత్ త్రివేది (32) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3, మోర్గాన్ 2, అలెక్స్ గ్రీన్ 2, మానీ ఒక వికెట్ తీశారు.






## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరింత దిగొచ్చాయి. క్రితం రోజుతో పోలిస్తే వీటి ధరలు స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ మార్కెట్‌లో శుక్రవారం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,58,000 పలికింది. గురువారంతో పోలిస్తే దాదాపు రూ.1600 తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,39,650గా ఉంది. మరోవైపు, కేజీ వెండి ధర రూ.9వేలు దిగొచ్చి రూ.2,60,000 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఈ లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. ఔన్సు పసిడి ధర 4,864 డాలర్లు, ఔన్సు వెండి ధర 74 డాలర్లుగా కొనసాగుతోంది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో మార్చి డెలివరీ కాంట్రాక్టుకు వెండి 2 శాతం తగ్గి కిలో ధర రూ.2.38 లక్షల వద్ద ఉంది. ఏప్రిల్ డెలివరీలకు పసిడి ధర స్వల్పంగా పెరిగి 10 గ్రాముల ధర రూ.1.52 లక్షలకు చేరింది.



## ఆర్‌బీఐ వడ్డీరేట్లలో మార్పుల్లేవ్..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇదే. గతేడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించిన సంగతి తెలిసిందే. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావు శాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.

### ఆర్‌బీఐ ప్రసంగంలోని కీలక అంశాలివే..

- ద్రవ్యోల్బణం, వృద్ధి అంచనాలు సానుకూలంగా ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది. కార్పొరేట్ కంపెనీల పనితీరు మెరుగుపడటం, అసంఘటిత రంగంలో స్థిరమైన వృద్ధి తయారీకి ఊతమివ్వనుంది.
- ఇటీవల కుదిరిన భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, త్వరలో జరగనున్న భారత్-అమెరికా ట్రేడ్ డీల్.. దేశీయ వృద్ధిని మరింత బలోపేతం చేయనున్నాయి.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం వృద్ధి నమోదవ్వొచ్చని అంచనా వేస్తున్నాం.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1శాతంగా ఉండొచ్చని అంచనా. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4శాతం, రెండో త్రైమాసికంలో 4.2శాతం ద్రవ్యోల్బణం నమోదవ్వొచ్చు.
- జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75వేల కోట్లుగా ఉంది.



## మీరు ఈ విజయానికి నిస్సందేహంగా అర్హులు : విరాట్ కోహ్లీ

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు డబ్ల్యూపీఎల్ 2026లో విజేతగా నిలిచింది. దీంతో రెండోసారి కప్పు సొంతం చేసుకున్నట్లయింది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఆర్సీబీ వుమెన్స్‌కు తమ శుభాకాంక్షలు తెలిపారు. 'మరోసారి ఛాంపియన్లుగా నిలిచి ఆర్సీబీ జెండాను ఉన్నతంగా ఎగురవేశారు. మీలో ప్రతిఒక్కరూ.. గర్వపడదగిన విజయాన్ని సాధించారు. స్మృతి, మొత్తం జట్టు, మేనేజ్‌మెంట్ బృందానికి ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు. మీరు ఈ గెలుపునకు నిస్సందేహంగా అర్హులు. ఈ అద్భుత క్షణాన్ని ఆస్వాదించండి. అభిమానుల ప్రేమను స్వీకరించండి' అని ఇన్‌స్టా వేదికగా కోహ్లీ.. ఆర్సీబీ జట్టు, స్మృతి మంధానను అభినందించాడు. ఐపీఎల్‌లో గతంలో ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించిన ఏబీ డివిలియర్స్‌కు డబ్ల్యూపీఎల్‌లో విజయం సాధించిన బెంగళూరు జట్టు ఫొటోను తన ఇన్‌స్టా స్టోరీలో అప్‌లోడ్ చేశాడు. వడోదర వేదికగా జరిగిన డబ్ల్యూపీఎల్ ఫైనల్‌లో ఆర్సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. స్మృతి మంధాన 87 పరుగులతో (41 బంతుల్లో, 12 ఫోర్లు, 3 సిక్సులు) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.

### మెగా టోర్నీ ముంగిట

## ఆసీస్‌కు ఎదురుదెబ్బ

### గాయం నుంచి కోలుకోని జోష్ హేజిల్‌వుడ్




పొట్టి ప్రపంచకప్ ముంగిట ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. కీలక పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం నుంచి కోలుకోకపోవడంతో అతడు మెగా టోర్నీకి దూరమయ్యాడు. ఆసీస్ అతడి స్థానంలో ఎవరినీ భర్తీ చేయలేదు. గాయంతో బాధ పడుతున్న అతడు కోలుకుని టోర్నీ మధ్యలో వచ్చి జట్టులో చేరతాడని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. కానీ అలా జరగలేదు. ఈ విషయమై సెలక్టర్ టోనీ డోడెమైడ్ మాట్లాడాడు. 'జోష్ హేజిల్‌వుడ్.. సూపర్ 8 నాటికి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను తిరిగి సాధిస్తాడని మేము ఆశించాం. కానీ తాజా సూచనల ప్రకారం అతడు కోలుకోవడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. అతడిని ముందే ఆటకు సిద్ధం చేయడం చాలా ప్రమాదకరం' అని టోనీ అన్నాడు. 'ప్రస్తుతానికైతే అతడి స్థానంలో ఎవరినీ రీప్లేస్‌మెంట్‌గా తీసుకోవడం లేదు. మేం ప్రారంభ మ్యాచ్‌లను ఇప్పుడు ఉన్న జట్టుతోనే ఆడగలమనిపిస్తోంది. అవసరమైనప్పుడు రీప్లేస్‌మెంట్ గురించి ఆలోచిస్తాం' అని టోనీ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా జట్టు టీ20 వరల్డ్‌కప్‌లో ఫిబ్రవరి 11న తన మొదటి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడనుంది. ఆస్ట్రేలియా తన నాలుగు ప్రారంభ మ్యాచ్‌లను శ్రీలంకలోని పల్లెకెలె, కొలంబో వేదికగా ఆడనుంది.



## హర్షిత్ రాణా పొట్టి ప్రపంచకప్‌నకు దూరం!

భారత పేసర్ హర్షిత్ రాణా గాయం కారణంగా టీ20 వరల్డ్ కప్ 2026 నుంచి వైదొలిగినట్లు సమాచారం. బుధవారం దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో హర్షిత్ మైదానాన్ని వీడాడు. అతడు ఆ మ్యాచ్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ వేసి 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్‌ను ఆపాడు. మోకాలి నొప్పితో బాధపడ్డట్లు కనిపించాడు. అతడి కుడి మోకాలి జాయింట్‌లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కాన్లలోనూ ఆ విషయం వెల్లడైనట్లు సమాచారం. డాక్టర్ల సూచన మేరకు హర్షిత్ రాణా మెగాటోర్నీ నుంచి వైదొలిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే టీమ్‌ఇండియా కూర్పులో మార్పులు చేర్పులు జరిగే అవకాశముంది. ఈ విషయాన్ని పొట్టి ప్రపంచకప్‌నకు ముందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు.

www.rajamudranews.com
రాజముద్ర
తెలుగు దిన పత్రిక




## 11న ఓటీటీలోకి అనగనగా ఒక రాజు

ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షి చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకు న్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100 కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు.

## సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస

టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.




# అక్కడక్కడా థ్రిల్ పంచే 'హనీ'

**హనీ.. మరో క్షుద్ర నేపథ్యంతో వచ్చిన నవీన్ చంద్ర థ్రిల్లర్ మెప్పించిందా? 'పలాస' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు కరుణ కుమార్. ఆయన దర్శకత్వంలో రూపొందిన డార్క్ సైకలాజికల్ థ్రిల్లర్ 'హనీ'. నవీన్ చంద్ర, దివ్య పిళ్లై జంటగా నటించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్లతో ఆసక్తిరేకెత్తించింది. మరి ఈ చిత్ర కథేంటి? ప్రేక్షకుల్ని భయపెట్టిందా? లేదా?**

**రివ్యూ**




ఆనంద్ (నవీన్ చంద్ర)కు మూఢ నమ్మకాలెక్కువ. తాంత్రిక విద్యల్ని అభ్యసించిన అతను.. దాని ద్వారానే కష్టపడకుండా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో జీవిస్తుంటాడు. తన గురువు సారంగపాణి (రాజా రవీంద్ర)తో కలిసి పిల్లి మాయను విక్రయించే దందాలోకి దిగుతాడు. అయితే దాన్ని సేకరించడం అంత ఆషామాషీ వ్యవహారమేమీ కాదు. వయసులోకి రాని ఆడపిల్లలతోనే ఆ తతంగాన్ని ఎంతో జాగ్రత్తగా పూర్తి చేయాల్సి ఉంటుంది. అందుకే దీనికోసం తన కూతురు మీరా (జయన్ని)ని ఎంచుకుంటాడు. అయితే ఈ పనికి ఆనంద్ భార్య లలిత (దివ్య పిళ్లై) తొలుత అడ్డు చెప్పినా.. అతని చిత్రహింసల్ని తట్టుకోలేక అంగీకరిస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? ఆనంద్ – సారంగపాణి చేసే తాంత్రిక పనుల వల్ల మీరా – లలితల జీవితాలు ఎలాంటి చిక్కుల్లో పడ్డాయి? వాళ్లని పూర్తిగా ఓ ఇంటిలో బందీ చేయడానికి వెనకున్న కారణమేంటి? అసలు పిల్లి మాయకి ఉన్న ప్రత్యేక శక్తులేంటి? ఈ కథలో రవణ (దివి) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి.

### ఎలా సాగిందంటే..

సులభంగా డబ్బు సంపాదించే మార్గాల్ని వెతుకుతూ.. మూఢనమ్మకాల్ని ఆశ్రయించే మనుషులు మన సమాజంలో ఎప్పుడూ కనిపిస్తూనే ఉంటారు. సైన్స్ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కాలంలోనూ.. క్షుద్ర దారుల్లో పయనిస్తూ సొంత కుటుంబాల్నే బలి తీసుకుంటున్న ఆ వికృత మానవ మృగాల కథల్ని తరచూ వార్తల్లో చూస్తూనే ఉంటాం. ఈ 'హనీ' కూడా అలాంటి ఓ చీకటి మనిషి కథే. అతని మూఢనమ్మకాల పిచ్చిలో ఛిద్రమైన ఓ తల్లీబిడ్డల కథే. ఈ తరహా కథలు ఇప్పటికే వెండితెరపైకి చాలా వచ్చినా.. ఇందులో టచ్ చేసిన పిల్లి మాయ అనే కాన్సెప్ట్ ఇప్పటి వరకు రాలేదనే చెప్పొచ్చు. ఓ మంచి సైకలాజికల్ డార్క్ థ్రిల్లర్‌ను తీయడానికి తగ్గ ముడిసరకు దీంట్లో ఉన్నప్పటికీ దాన్ని అంతే థ్రిల్లింగ్‌గా తెరపైకి తీసుకురాలేకపోయారు దర్శకుడు కరుణ కుమార్. ముఖ్యంగా ఇలాంటి డార్క్ థ్రిల్లర్స్‌లో కనిపించాల్సిన ఉత్కంఠ.. ఊహించని మలుపులు సినిమాలో కనిపించవు. ఎక్కడో మారుమూల కొండ గుహలో ఓ తెగ క్షుద్ర దేవతను ఆరాధించే ఎపిసోడ్‌తో కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆఫీస్‌లో అలాంటి తాంత్రిక పూజలే చేశాడన్న కారణంతో హీరోని తోటి ఉద్యోగుల చితక్కొట్టడం.. ఉద్యోగం నుంచి గెంటేయడం చూస్తే ఈ పాత్రతో దర్శకుడు ప్రేక్షకుల్ని గట్టిగే భయపెట్టనున్నాడన్న అనుభూతి కలుగుతుంది. అతని మూఢనమ్మకాల వల్ల.. మూర్ఖత్వపు వ్యవహార శైలి వల్ల కథానాయిక.. ఆమె కూతురు పడే ఇబ్బందులు మనసుల్ని మెలిపెడతాయి. హీరో తన భార్యాబిడ్డలకు మాయ మాటలు చెప్పి.. సారంగపాణి ఇంట్లోకి దించినప్పటి నుంచే కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక కథకు కీలకమైన పిల్లి మాయ సేకరణ సీక్వెన్స్ ఆరంభంలో థ్రిల్లింగ్‌గానే అనిపిస్తుంది. కానీ, ఆ తర్వాత ఏంటి? దానితో చేయబోయే పనేంటి? అనే ప్రశ్న మొదలైనప్పటి నుంచే సినిమాలో అసలు సమస్య మొదలవుతుంది. విరామ సన్నివేశాలు కాస్త థ్రిల్లింగ్‌గానే అనిపించినా.. ద్వితీయార్ధం నుంచి కథ ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా మారిపోయింది. షష్ఠి దేవత.. పిల్లి మాయ.. ఈ నేపథ్యంలో సాగే క్షుద్ర పూజలు గురించి ప్రేక్షకులకు రివీల్ అయిపోయాక తెరపై కొత్తగా చూపించడానికి దర్శకుడి వద్ద బలమైన స్టఫ్ కనిపించలేదు. పతాక ఘట్టాలు ఊహలకు తగ్గట్లే ఉంటాయి. ముగింపు మరీ సంతృప్తినివ్వకపోయినా.. ఫర్వాలేదనిపిస్తుంది.

### ఎవరెలా చేశారంటే..

క్షుద్ర పూజల్ని ఆచరించే ప్రతినాయక ఛాయలున్న వ్యక్తిగా ఆనంద్ పాత్రలో నవీన్ చంద్ర చక్కగా నటించారు. నిజానికి ఇలాంటి సైకో పాత్రలు తనకు కొట్టిన పిండే. భర్త చేతిలో చిత్రహింసలకు గురయ్యే భార్యగా దివ్య పిళ్లై నటన మనసుల్ని హత్తుకుంటుంది. పతాక ఘట్టాల్లో ఆమె పాత్రలోని మరో కోణం థ్రిల్ పంచుతుంది. చైత్ర పాత్ర పోషించిన పాప భావోద్వేగభరితమైన నటనతో కట్టిపడేస్తుంది. రాజా రవీంద్ర, దివి తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. కరుణ కుమార్ ఎంచుకున్న కథలో కొత్త అంశం ఉన్నా.. దాన్ని థ్రిల్లింగ్‌గా తెరపై చూపించలేకపోయారు. నెమ్మదిగా సాగే కథనం.. సాగదీత సన్నివేశాలు చిత్ర ఫలితాన్ని ప్రభావితం చేశాయి.

## నభా నటేష్ మెస్మరైజ్ స్టిల్స్

'నన్ను దోచుకుందువటే' మూవీతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన నభా నటేష్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత 'అదుగో' అనే సినిమాలో నటించింది. కానీ ఈ చిత్రం అంతగా విజయం సాధించలేకపోయింది. ఆ తర్వాత ఎనర్జిటిక్ స్టార్ రామ్ నటించిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో ఫుల్ ఫామ్‌లోకి వచ్చింది. దీంతో ఈ చిన్నదానికి వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా 'డిస్కో రాజా', 'సోలో బ్రతుకే సో బెటర్', డార్లింగ్ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం నిఖిల్ సరసన 'స్వయంభు' మూవీతో పాటు, నాగబంధం సినిమాలో నటిస్తోంది. అలాగే సోషల్ మీడియా లో ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ తన అందచందాలతో కుర్రకారుకు అందాల విందును వడ్డిస్తుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో బ్లూ కలర్ లెహంగాలో చెస్ట్ పార్ట్ అండ్ నావెల్ పార్ట్ కనిపించేలా బోల్డ్ షో చేసింది. తెల్లటి స్కిన్‌లో బాడీ పార్ట్స్ కనిపించేలా ఈ అమ్మడు ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. గోల్డ్ నెక్లెస్ వేసుకుని మత్తెక్కించే కళ్లతో మెస్మరైజ్ చేసింది. ఇక వీటికి.. 'బ్లూ డ్రీమ్స్' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు క్యా మాల్ హై అని, సో హాట్ అని, నిన్ను ఇలా చూస్తుంటే హార్ట్ బీట్ పెరిగిపోతుందంటూ కామెంట్స్ చేస్తున్నారు.





## మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.

## మాదక ద్రవ్యాల ప్రభావంతో..
# అల్లుకున్న యుఫోరియా




**రివ్యూ**

ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రు లు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపార వేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుం ది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందులయ్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించార న్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల ముఠాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపో యారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మన సుల్ని కదిలించేలా ఉంటాయి.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com